


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు 11


# శివారు.. సమస్యల షికారు..!

- రాజధాని నగర శివారు ప్రాంతాల్లో రాజ్యమేలుతున్న సమస్యలు
- అభివృద్ధికి నోచుకోని హయత్ నగర్ డివిజన్‌లోని కాలనీలు
- డ్రైనేజీ లేక ప్లాట్ల మధ్యనే పేరుకుపోతున్న మురుగు
- సమస్యలకు నిలయంగా మారిన బ్లెడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీ
- పక్క కాలనీల డ్రైనేజీ కూడా ఇక్కడికే..
- ప్రజాప్రతినిధులు పరిశీలించి వెళ్లినా ఎక్కడి సమస్యలు అక్కడే..
- ట్యాక్స్‌లు కట్టించుకుంటున్నారు కానీ, కాలనీని పట్టించుకోవడం లేదు
- సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్న కాలనీ ప్రజలు



తెలంగాణ రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నగర శివారు, ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో వెలసిన కాలనీలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ఆశలతో కట్టుకున్న సొంత ఇండ్లల్లో ఉంటున్నా, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఎందుకు ఇక్కడికి వచ్చామాని బాధపడాల్సి పరిస్థితి దాపురించిందని స్థానిక ప్రజలు నిట్టూర్చుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పట్టణ శివారు ప్రాంతమైన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీల పరిస్థితి ఇప్పుడు ఇలాగే ఉంది.... వివరాలు 2లో

### రూ.70 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి

## చిక్కిన అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్

- చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్
- మొక్కల కాంట్రాక్టు బిల్లులు క్లియర్ చేసేందుకు లంచం అడిగిన శ్రీనివాస్
- రూ. 45 లక్షల కాంట్రాక్టుకు బిల్లులు క్లియర్ చేసేందుకు రూ. 2,20,000 లక్షల లంచం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. చాంద్రాయణ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు. రూ. 45 లక్షల విలువైన మొక్కల కాంట్రాక్టుకు సంబంధించిన మొక్కల పదార్థాల సరఫరాకు చెక్ మెజర్డ్ బిల్లులను క్లియర్ చేసేందుకు శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశాడు. బాధితుడిని లంచం డబ్బులు తీసుకుని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు. దీంతో కాంట్రాక్టర్ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని శ్రీనివాస్ వద్దకు వచ్చాడు. కాంట్రాక్టర్ నుంచి రూ. 2, 20,000 లంచం డిమాండ్ చేయగా, అందులో భాగంగా రూ. 70, 000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## జామై ఉస్మానియా మెయిన్ రోడ్డు ఆనుకొని పరిమితులు మించి నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడా ఆర్ట్స్ కాలేజీ మెయిన్ రోడ్డును ఆనుకొని ఇష్టానుసారంగా ప్రభుత్వ అనుమతులను పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జలమండలి "మోటార్ ఫ్రీ టాప్" డ్రైవ్ ప్రారంభం

- అక్రమ మోటార్ వాడకాన్ని... నీటి వృథాను నియంత్రించేందుకు చర్యలు
- నీటి సరఫరా సమయంలో మాదాపూర్ లో పర్యటించిన ఎండీ
- సరఫరాలో లో పెషర్ సమస్యను తగ్గించడానికి కసరత్తు
- జలమండలి పరిధిలో అన్ని డివిజన్లలో డ్రైవ్ ప్రారంభం
- మొదటి రోజే 64 ఇల్లీగల్ మోటార్లు స్వాధీనం.. 84మందికి పెనాల్టీ విధింపు.

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో అక్రమ మోటార్ వాడకాన్ని అరికట్టడానికి.. నీటి వృథాను నివారించడానికి జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్‌ను ప్రారంభం అయింది. ప్రధానంగా లో ప్రెజర్ ఉన్న ప్రాంతాలు.. మోటార్ల వాడకం ఎక్కువగా ఉన్న కాలనీలలో ఈ డ్రైవ్‌లో బాగంగా ఎండీ నుంచి క్షేత్ర స్థాయిలో సిబ్బందితో కలిసి పాల్గొని కొన్ని ప్రాంతాల్లో మోటార్లు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి విజిలెన్స్, స్థానిక అధికారులతో కలిసి మాదాపూర్ లోని కాకతీయ హిల్స్ లో నీటి సరఫరా



సమయంలో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. కొంతమంది అపార్ట్మెంట్ వాసులతో ముచ్చటించిన ఎండీ దాదాపు 150 కిలో మీటర్ల నుంచి పెద్ద పంపులు, భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని.. మిగతా 2లో

# శివారు... సమస్యల షికారు...!







హయత్ నగర్, మేజర్ న్యూస్: నగర శివారు ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రాంతమైన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ మురుగు నీటిలో మునిగిపోతోంది. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, తాగునీటి సరఫరా, కరెంట్, రోడ్లు ఇలా మౌలిక వసతులు ఏమీ లేకపోవడంతో బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం తిరుగని అధికారి లేదని, ప్రజాప్రతినిధుల వద్దకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నా, వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా స్థానిక సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

**ఇండ్ల మధ్యనే మురుగు..**

నిధులు మంజూరైనా డ్రైనేజీ లైన్ రాకపోవడంతో ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లలోకి మురుగు నీరు వెళ్లి దోమలకు ఆవాసాలుగా మారుతోంది. ఖాళీ ప్లాట్ల వారు ఫెన్సింగ్ లాంటివి వేసుకున్నా మురుగు నీరు అంతా అక్కడే జమ అయ్యి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. ఇండ్లలో వాడుకునే నీటితో పాటు వర్షం నీరు కూడా జమవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇక్కడి నుంచి వచ్చే దుర్వాసన తట్టుకోలేక ఇండ్లల్లో ఉండే వారు తలుపులు మూసుకుని ఉండే పరిస్థితి నెలకొన్నది. అంతేకాకుండా రోడ్లు లేకపోవడంతో మట్టి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోంది. గ్రీన్ ఉడ్ కాలనీ, కమర్షల్ కాలనీలోని డ్రైనేజీ కూడా వాసవీ లేఅవుట్ నుంచి బ్లడ్ బ్యాంక్ కాలనీకి వచ్చి చేరుతోంది. ఆయా కాలనీల వారికి చెప్పినా వారు పట్టించుకోకపోవడం మరో సమస్యగా మారింది.

**స్ట్రీట్ లైట్లు, రోడ్లు లేక ఇబ్బందులు..**

సాయంత్రమయ్యిందంటే చాలా బ్లడ్ బ్యాంక్ కాలనీ వాసులు భయటకు వెళ్లాలంటేనే భయభ్రాంతులకుగురవుతున్నారు. వీధిలైట్లు లేకపోవడంతో గుంతల రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులు పడుతుండగా, పాములు సైతం ఇక్కడకు వస్తున్నాయని కాలనీ ప్రజలు చెబుతున్నారు. చీకట్లో ఇంటికి వెళ్లాలంటే ఆందోళనకు గురువుతున్నారు. ఇటీవల పాములు ఇండ్ల మధ్యకు వస్తున్నాయని, తమను పట్టించుకునే నాథుడే లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై వీధిలైట్లు వెలగాలంటే తామే బల్బులను కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకుంటున్నామని అంటున్నారు. మట్టి రోడ్లు ఉండడం, రోడ్లపైనే మురుగు నీరు ప్రవహిస్తుండడంతో రాత్రి వేళల్లో ఈ ప్రాంతానికి రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు.

**ట్యాక్స్‌లు కడుతున్నా.. ప్రాబ్లెమ్స్ అలాగే..**

ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్, హౌస్ ట్యాక్స్ ఇలా ప్రతి దానికి పన్ను కడుతున్నా ప్రాబ్లెమ్స్ మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిపోయింది. బ్లెడ్ బ్యాంక్ కాలనీలో పదుల సంఖ్యలో ఇండ్లు నిర్మాణాలు జరిగాయి. మరిన్ని ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఆయా నివాసాల వారు ప్రభుత్వానికి క్రమం తప్పకుండా ట్యాక్స్‌లు కడుతున్నా, మౌలిక వసతులు లేకపోవడంతో సమస్యలతో సతమతమవుతున్నారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు.

**పేరుకే అసోసియేషన్..**

1994లో వాసవీ కన్యకా పరమేశ్వరీ పేరుపై లేఅవుట్ ఏర్పాటు చేశారు. అప్పుడు ఏర్పాటైన అసోసియేషన్ బృందం ఇప్పటికీ కొనసాగుతోంది. వారు స్థానికంగా ఉండకపోవడంతో కాలనీలో ఉండే సమస్యలు తెలియడం లేదు. కాలనీ డెవలప్‌మెంట్ కోసం ప్రతి ఏడాది ప్రతి ఇంటి నుంచి సంవత్సరానికి రూ.2వేల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన సొమ్మంతా వారి వద్దనే ఉండడంతో స్థానికంగా ఏదైనా ఏర్పాటు చేసుకోవాలంటే ఇబ్బందిగా మారింది. కాలనీలో ఎవరైనా ఇల్లు కట్టుకున్నా, కొనుక్కున్నా తమకు ఇన్‌ఫాం చేయాలని వారు ఆర్డర్ వేస్తూ నిధులను అట్టిపెట్టుకుంటున్నారే తప్ప కాలనీకి ఖర్చు చేయకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**పట్టని ప్రజాప్రతినిధులు..**

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్ నగర్ డివిజన్ శివారు ప్రాంత కాలనీలను ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీలో సమస్యలపై స్థానికులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తమ కాలనీలో పర్యటించాలని వేడుకున్నారు. దీంతో ఒకటి, రెండు సార్లు వచ్చిన ప్రజాప్రతినిధులు స్థానికంగా ఉన్న సమస్యలను చూసి ఆశ్చర్యపోయారు. ఇన్ని ఇబ్బందులు పడుతున్న ఈ కాలనీ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్లినా, ఇప్పటికీ ఆ కాలనీ తలరాతమాత్రం మారలేదనే చెప్పాలి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కాలనీలోని సమస్యలు అలాగే ఉన్నాయి తప్ప ఒక్కటి కూడా పరిష్కరించలేదని కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు బ్లడ్ బ్యాంక్ కాలనీతో పాటు చుట్టు పక్కల కాలనీల్లోని సమస్యలు పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**సమస్యలు పరిష్కరించాలి..**

బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవీ కాలనీలో మౌలిక వసతులు లేవు. ఇక్కడి ప్రజలు నిత్యం సమస్యలతో సహవాసం చేస్తూ జీవిస్తున్నారు. మూడు, నాలుగు ఏండ్ల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశాం. ఒకటి, రెండు సార్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి వచ్చి సమస్యలు తెలుసుకున్నారు. వారు వచ్చి వెళ్లి నెలలు గడుస్తున్నా సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా తమ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం. – రవి, వాసవీ నగర్ కాలనీ

## జలమండలి “మోటార్ ఫ్రీ టాప్” డ్రైవ్ ప్రారంభం





***మొదటిపేజీ తరువాయి...*** వెయ్యి లీటర్లకు శుద్ధి చెయ్యడానికి రూ. 50 వరకు ఖర్చు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నామని, అలాంటి నీటిని మొక్కలకు, ఫ్లోర్, వాహనాలను కడగడానికి వినియోగించకూడదని అన్నారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని గార్డెనింగ్, నిర్మాణం తదితర అవసారకు వృధా చేయకూడని విజ్ఞప్తి చేసారు.

అలాగే నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అలాగే నీటి సరఫరా అవరాలకు సరిపోక ట్యాంకర్ బుక్ చేస్తున్నారని.. దీంతో ట్యాంకర్ డిమాండ్ పెరుగుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ డ్రైవ్ జలమండలి పరిధిలోని అన్ని డివిజన్ ప్రాంతాల్లో నిర్వహిస్తామని.. ఈడీ డైరెక్టర్ నుంచి కిందిస్థాయి లైన్ మెన్ వరకు పాల్గొని అక్రమ మోటార్లు ను సీజ్ చేసి నీటి వృధా అరికట్టాలని సూచించారు. అంతకు ముందు ప్రాంతంలోని అపార్ట్మెంట్ వాసులు జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి జలమండలి విజిలెన్స్ సిబ్బంది మోటార్లు సీజ్ చేసారు.

మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో మొదటి రోజు ఇప్పటివరకు అన్ని డివిజన్ లలో కలిపి మొత్తం 64 మోటార్లను సీజ్ చేయగా 84 మంది వినియోగదారులకు అక్రమంగా మోటార్లు ఉపయోగించినందుకు.. నీటి వృధా చేసినందుకు పెనాల్టీ విధించారు. అత్యధికంగా ఓ అండ్ ఎమ్ డివిజన్ లో 6 ఎస్ఆర్ నగర్ పరిధిలో 25 మోటార్లు సీజ్ చేసి పెనాల్టీ వేశారు.

**నల్లా మోటర్ బిగించడం చట్టరీత్యా నేరం..**

మహా నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి.కానీ కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు అమర్చి నీటిని తోడుతున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తారు. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు నమోదు చేస్తారు. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగంచకూడదు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

## అత్యంత వృద్ధురాలు కన్నుమూత....

### - సంతాపం తెలిపిన నాయకులు,బంధువులు

### - అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

మాదాపూర్ మేజర్ న్యూస్ : పటాన్‌చెరు నివాసి నాగసాని లింగమ్మ (టప్పా నింగమ్మ) వయస్సు దాదాపు 100 సంవత్సరాలు జీవించింది .కాగా ఆమె శనివారం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ కన్నుమూశారు. ఆమె స్వర్గీయ నాగసాని దుర్గయ్య ముదిరాజ్ భార్య. వయస్సు మించిపోవడంతో మంచానికే పరిమితమైన ఆమెకు మనవడు జగదీష్ నిరంతరం సేవలందిస్తూ వచ్చారు. వృద్ధాప్యంలో కూడా కుటుంబం ఆమెకు సంతానంగా తోడుగా ఉంది సేవలు అందించిన తీరును పలువురు కొనియాడారు. లింగమ్మ మృతి పట్ల పలువురు నాయకులు, బంధువులు, మిత్రులు సంతాపం తెలిపారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు టప్ప కుమార్, ఎండిఆర్ ఫౌండేషన్,బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ తమవంతుగా కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు.ఆమె అంత్యక్రియలకు నాగసాని తులసీదాస్, సప్పనదేవ్ , నాగసాని మాణిక్యం, టప్ప శ్యాం రాజ్, టప్ప కృష్ణ, టప్ప ప్రభు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జలగరి ఎట్లయ్య తదితరులు హాజరయ్యారు. పుష్పక



వాహనంలో ఆమెను వైకుంఠధామం వరకు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి.

## జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి కుటుంబ సమేతంగా జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు రాగం జాగృతి అనిరుధ్ యాదవ్ చద్దర్ సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తన డివిజన్ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఎన్‌రెడ్డినగర్ ఫేస్-1 సభ్యులు



## కాలనీ సమస్యల పరిష్కారానికి వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్ -1 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నెలకొన్న సమస్యలను వివరిస్తు వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అద్యక్షులు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్, ట్రెజరర్ నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు రాములు, జాయింట్ సెక్రటరీ రవికిరణ్‌రెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, ప్రభాకర్, హరిగోపాల్, అజయ్, కాశిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

# ఏమ్మెల్సీ కవితమ్మ పదేళ్లు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు పూలే గుర్తుకు రాలేదా?



**మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ లీడర్ సోషల్ వర్కర్ సునీత్.**

మలక్పేట్, మేజర్ న్యూస్ః ఎంపీ ఎలక్షన్స్ లలో గుండు సున్నా వచ్చిన, తెలంగాణా సమాజం కర్రు కాల్చి వాతా పెట్టిన కవితమ్మకు, బీఆర్ ఎస్ పార్టీ నేతలకు బుద్ధి రాలేదని మలక్పేట్ కన్షన్సీ కాంగ్రెస్ పార్టీ లీడర్ సునీత్ ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని ఇందిరా పార్క్ లో కవిత గారు ధర్నా చేస్తుంటే బాధ పడాలో? సంతోష పడాలో? నవ్వాలో? ఏడవాలో? అర్థ%శీ% కావడం లేదని వ్యగ్యానించారు. ఆయన మంగళవారం నాడు సూర్య పేపర్ విలేకరి తో మాట్లాడుతు దగ్గర దగ్గర పదేళ్లు పాటు పూలే విగ్రహం ఏర్పాటు చేయకుండా ఇదే కవితమ్మ ఏం చేసిందని ప్రశ్నించారు? అధికారం లో ఉన్నప్పుడు పూలే విగ్రహం గురించి మీకు,మరియు ఇతర లీడర్ల కు ఎందుకు గుర్తుకు రాలేదు ? అని విమర్శించడం జరిగింది. పూలే విగ్రహన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నెరవేరస్తుందని కాంగ్రెస్ పార్టీ లీడర్ సునీత్ స్పష్టం చేశారు.

## కటికరెడ్డి అరవిందరెడ్డిని కలిసిన బిఎన్‌రెడ్డినగర్ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం బిఆర్‌ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అరవింద్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి దన్‌రాజ్, ట్రెజరర్ నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు రాములు, జాయింట్ సెక్రటరీ రవికిరణ్‌రెడ్డి, కల్చరల్‌సెక్రటరీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, కాశిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రామచంద్రమూర్తి తదితరులు ఉన్నారు.

## బంగారుమైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేసిన ఆలయ ఫౌండర్ గుర్రం పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ నెల 23న జరుగనున్న శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ వ్యవస్థాపకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సారంగపాణి, ఆలయ సభ్యులు ప్రకాష్, జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డును అందుకున్న బైల్పటి రవీందర్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: రవీంద్ర భారతిలో జరిగిన దళిత రత్న అవార్డుల కార్యక్రమంలో చైర్మన్ ఇటుకరాజు చేతుల మీదుగా సికింద్రాబాద్ కు చెందిన బైల్పటి రవీందర్ కు దళిత రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తూర్పాటి కుమార్, కాశీ రవీందర్‌కు అభినందనలు తెలిపారు.

## యాదవ సంఘం కమిటీ సభ్యునికి జన్మదిన శుభాకాంక్షలు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్ : ఎర్రగడ్డ డివిజన్ గొల్ల కురుమ యాదవ్ సంఘం కమిటీ సభ్యులు వేల్పుల యాదగిరి యాదవ్ జన్మదినం సందర్భంగా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ తన నివాసంలో యాదగిరి యాదవ్‌తో కలిసి కేక్ చేసిన అనంతరం అతన్ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన ఎస్సీ సెల్ అధ్యక్ష్యులు చంద్ర శేఖర్, కే.లాలు ప్రసాద్ యాదవ్, ఆకాష్ , సయ్యద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## కోఠి ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన సూపరింటెండెంట్ డా. ఆనందాచార్య



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃడా.బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి.ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఆనందాచార్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ.డా. అనిల్‌కుమార్, అసోసియేట్ ప్రొ.డా. సంపత్‌కుమార్,అసిస్టెంట్ ప్రొ.డా. రమేష్, టిఎన్‌జివో యూనిట్ అధ్యక్షులు టి. రాజు,కార్యదర్శి భాస్కర్,కోశాధికారి రవి,హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి,కాంట్రాక్టర్ శ్రీనివాస్,హెడ్ నర్సు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పుదీనా దండవేసి నివాళులు అర్పించిన స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం టిఎన్‌జివోస్ స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ యూనిట్ ప్రతినిధులతోకల్సి ట్యాంక్‌బాండ్‌కువెళ్ళి ప్రత్యేకంగా డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి భారీ పుదీనా దండనువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం జాయింట్ సెక్రెటరిలు సుదర్శన్,శ్రీనివాస్‌బాబు, సత్యనారాయణ, బాలాజీ గోస్వామి,నగేష్,రవీందర్, గిరి,నవనీత్,పురుషోత్తం,వి.ఎస్.రాజు, విశాల్ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు కె.ఆర్.రాజ్‌కుమార్ ప్రత్యేకంగా భారీ కేక్‌ను కట్‌చేసి,అందరికి తినిపించి,జయంతి శుభకాంక్షలు తెలిపారు.

### LOSS OF DOCUMENTS

TUKARAM SRINIVASULU S/O LATE TUKARAN NARAYANA, aged about 56 years, R/o H. No. 6-458/114, Madhusudhan Roddy Nagar, Chintal, Quthbulapur Mandal, Medchal-Malkajgiri District Lost Original Sale Deed vide Doc. No. 424/1992 Registered on:16-01-1992, registered at SRO Medchal, while traveling at Tarnaka area on 29.3.2025

---

IN THE COURT OF THE HON'BLE I ADDL.PRL. SENIOR CIVIL JUDGE: CUM CHIEF JUDICIAL MAGISTRATE: RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
O.S.NO. 200 OF 2025

Between:
1.Smt. Revalli Lavanya W/o. Revalli Devender D/o. Kanugula Lalaiah and Kanugulla Devamma Aged about 45 , Occ: House Hold, R/o. 6-5-13/85, Drl. Finance Colony,Opp: BDL Vanasthlipuram, Ranga Reddy District T.S 500070 ....Plaintiff
And
The Tahsildar , Hayathnagar Revenue Mandal, Ranga Reddy District
All concerned ....Respondents

The above named plaintiff filed the above suit to declare her as the legal heirs of Late Late. Kanugula Lalaiah and Kanugula Devamma with respect to the below suit schedule properties

A- SCHEDULE PROPERTY

All that the Plot No. 17, Door No. 369, in Category LIG in Phase V of Vanasthalipuram, Residential Complex, admeasuring 145. 67 Sq. Yards, or 121.80 Sq. mtrs, in Sy.No. 201, Situated at self finance Colony, Sahebnagar Kalan, Vanasthalipuram, Hayathnagar Revenue Manda, Ranga Reddy District and bounded by North : 9 Mtrs Road, South: Plot No. 22 LIG, East: Plot No. 16 LIG, West: Plot No. 18 LIG

B- SCHEDULE PROPERTY

All that the piece and parcel of land bearing Plot No. 34, ( Middle part) admeasuring 140 Sq.yards, or 117.05 Sq.mtrs, in Sy.No. 184, 219, and 220 in ward No. 5, Block No. 2, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by North : 30ft wide Road, South : well, East: Plot No. 34 ( Eastern Part) West: Plot No. 34 ( Western Part)

C- SCHEDULE PROPERTY

All that the piece and parcel of Open Plot 99, admeasuring 165 Sq.yardsm Plot No. 100 165 Sq.yards, and Plot No. 101 165 Sq.yards, Total Admeasuring 495 Sq.yards, or 413 Sq.mtrs, in Sy.No. 33/A. 33/AA & 33 /A3 situated at Kulkulepalle Village, Madgula Mandal, Ranga Reddy District Ranga Reddy District, under Kulkulepalle Gram Panchayath Registration Sub-district Ibrahimpatan and bounded by North : 25 ft Road, South: Plot No. 98.East: Plot No's 102,103, & 104,West 33 ft wide Road.

The said case is posted on 23-4-2025 to appear who ever interested to contest the matter, If any person is about to claim the Legal heir ship of the said Late. Late. Kanugula Lalaiah and Kanugula Digamma he/she/they may attend the above said Court at 10-30 a.m. on 23-4-2025 either in person or through Counsel to contest the matter. Otherwise the matter will be decided in your absence.
Hence, this public notice.

// BY ORDER OF THE COURT//
M/s. P.RAJESWARA RAO & ASSOCIATES
Advocates,
P.No.283/A, Prashanthnagar,
Vanasthalipuram,Hyderabad-070
Mobile: 9392966166

---

IN THE COURT OF THE HON'BLE IV ADDL.SENIOR CIVIL JUDGE.
RANGA REDDY DISTRICT.
AT L.B.NAGAR
O.S.No. 235 of 2025

Between:-
Akumadupula Hanumanthu And others . .. Plaintiffs
And
1. The Tahsildar, Hayathnagar Mandal. Ranga Reddy District At Hayathnagar
2. All Concerned ...Defendants
To
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs and Successors of Late Smt. Akumadupula Satyavathi. W/o. Akumadupula Hanumanthu. who died on 02-02-2024 in respect of the Suit Schedule Property and the suit is stands posted to 01-05-2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 01.05-2025 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot Nos.24 and 25. admeasuring 512 Sq.yards or equivalent to 428.03 Sq.mtrs. in Sy. Nos.132 and 133. situated at SAHEBNAGAR (KALAN) Village. Hayathnagar Mandal. Ranga Reddy District and bounded by: NORTH: Plot Nos.22 & 23 SOUTH: 25' feet wide Road EAST: Neighbour's Land WEST: Plot No.26

(BY ORDER OF COURT)
M/s. U.NAGA SUDHA, Advocates,
Counsel for the Plaintiffs,
Cell: 6309559472

---

IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE:
MEDCHAL-MALKAJGIRI DISTRICT:
AT: KUSHAIGUDA
O.S. No. 185 OF 2025

BETWEEN:
1. Gaddam Indira W/o Late G. Ramnadh Reddy, Aged about: 61 years, Occ: Household, 2. Gaddam Vishveshwar Reddy S/o Late G. Ramnadh Reddy, Aged about: 39 years, Occ: Pvt. Employee,
Both R/o 3-12-117/A/5, P.S. Colony, Ramanthapur, Amberpet, Hyderabad – 500 013.
3. Gaddam Abdullah Reddy @ Gaddam Rameshwar Reddy S/o Late G. Ramnadh Reddy Aged about: 36 years, Occ: Pvt. Employee, R/o 8-1-332/A/3/13 and 14, Lane No.5, Arvind Nagar Colony, Towlichowki, Golconda, Hyderabad. ...Plaintiffs
AND
1. The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District.
2. All concerned ...Defendants
To
All concerned ...Defendant No.1

Please take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of Late Gaddam Ramnadh Reddy and the same is posted on 01-05-2025. if any person/s having any objection / claims kindly appear either in person or through an Advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court//
Sd/- CHENNA SRINATH
S. RAJASEKHAR REDDY
ADVOCATES
H. No.42-593/2/1, Plot no. 1 part,
Road No. 3, Green Hills Colony,
Moula-ali, Hyderabad - 040
Cell: 9866327744

# సమైక్యతతోనే కాలనీలు శరవేగంగా అభివృద్ధి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమైక్యతతోనే కాలనీలు శరవేగంగా అభివృద్ధి చెందుతా యని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. సోమ వారం రాత్రి నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ చిలుక సుధా కర్ తో పాటు ఇతర సభ్యులను, కార్పొరేటర్ దంపతులు శాలువాలతో సన్మానించి అభి నందించారు. తమ కాలనీలో వివిధ అభివృ ద్ధి పనులను పూర్తి చేసినందుకు, కాలనీ వాసులు కార్పొరేటర్ దంపతులను పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరే టర్ మాట్లాడుతూ..చిన్నా పెద్దా, యువత, మహిళలు అందరూ ఈ సమావేశంలో పాల్గొ నడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశం ఎటు పోతుందో కూడా పట్టించుకోని వారు చాలా మంది ఉంటారు. వారంతా మిమ్మల్ని చూసి నేర్చుకోవాలన్నారు. నిత్యం సెల్ ఫోన్, సోషల్ మీడియాతో బిజీ బిజీగా గడిపేస్తు న్నారు. ఇంట్లో ఎదురుగా ఉన్న మనుషుల్ని కూడా ఈ రోజుల్లో పలకరించే పరిస్థితు లలో నేడు అనేక మంది ఉన్నారన్నారు. కాలనీ వాసులు అందరూ ఒకే దగ్గర సమావేశమై కాలనీ అభివృద్ధి గురించి మాట్లాడుకోవడం నిజంగా అభినందనీయమ న్నారు. గత 30 సంవత్స రాలుగా వరుసగా ప్రెసిడెంట్ గా మల్లికార్జున్, సెక్రటరీగా సుధాకర్ లనే కాలనీవాసులు ఎన్నుకోవడం అనేది కూడా వాళ్ళ పని తీరుపై స్థానికులకు ఉన్న అపార మైన నమ్మకమన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల పని తీరును కార్పొరేటర్ ప్రశంసించారు. గత నాలుగు సంవత్సరాలుగా నెహ్రూనగర్ కాలనీ ఎంతో అభివృద్ధి చెందిందని, చిన్న వర్షానికి ముంపు కు గురయ్యే ఈ కాలనీలో తాను ఆర్ సీసీ పైపులైన్ లు, రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేశానని,ఇంకా 2 రోడ్లు పూర్తి చేస్తే ఈ కాలనీ లో రోడ్ల సమస్య పూర్తిగా తీరినట్టేనని, నిధు ల లభ్యతను బట్టి ఆ పనులు కూడా తాను త్వరలో పూర్తి చేస్తానని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కాలనీవాసులకు హామీనిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు కృష్ణ, కాలనీ ప్రెసిడెంట్ మల్లికా ర్జున్, జనరల్ సెక్రటరీ చిలుక సుధాకర్,వైస్ ప్రెసిడెంట్ మధు, నాగరాజు, శివకుమార్ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, గోపాల కృష్ణ, ట్రెజరర్స్ నాగేశ్వరరావు, దినేష్,పటేల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కళ్యాణ్, నంద కిషోర్, ఉదయ్ కిరణ్, ఆర్గనైజర్ మెంబర్స్ రఘు, హేమంత్, వివేక్, మజార్,శ్రవణ్ కుమార్, రాము, దినేష్, సూరజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సౌందర్య పరిశ్రమలో డజ్లర్స్ అగ్రస్థానం

▶▶ డజ్లర్స్ మేకప్ స్టూడియో అండ్ అకాడమీలో బ్యూటీ సేవలు ▶▶ శిక్షణ, ఉపాధి అవకాశాలు






వనస్థలిపురం,మేజర్న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్కుంటలో స్థాపించిన డజ్లర్స్ మేకప్ స్టూడియో అండ్ అకాడమీ బ్యూటీ సేవల పరిశ్రమలో క్రాంతికారి మార్పులను సృష్టిస్తోంది. సౌందర్య శిక్షణ, మేకప్ ఆర్టిస్ట్రీలో నైపుణ్యం, ఆధునీకతను కలిపిన ఈ సంస్థ యువతకు ఉపాధి అవకాశాలను, అనుభవాలను అందించడంలో ముందుంటుంది. చింతల్కుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన డజ్లర్స్ మేకప్ స్టూడియో అండ్ అకాడమీని కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వర్ణమాధవిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. నేటి సమాజంలో ప్రజలకు సౌందర్య పోషణతో పాటు మేకప్, బ్యూటీ సేవలను అందించడంతో పాటు యువతకు మంచి శిక్షణ అందించడం కోసం డజ్లర్స్ స్టూడియో ఏర్పాటు చేయడం హర్షణీయమని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యత, నమ్మకంతో కూడిన సేవలను అందించి మన్న నలు పొందాలని వారు నిర్వా హకులకు సూచిం చారు. ప్రొఫెషనల్జేకప్ సేవలు, వినియోగదారుల అవసరాలను సృష్టికరంగా తీర్చడం, నైపుణ్యం ప్రాప్తికి అత్యాధునిక పద్దతులతో శిక్షణ, అందం పరిశ్రమలో వినియోగ దారులను ఆకట్టుకునే సౌందర్య పదార్థాల ప్రోత్సాహంలో డజ్లర్స్ అభివృద్ధి దిశలో సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వివిధ కోర్సుల ద్వారా యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇవ్వడం, కళాశాలలు, సినిమా రంగం, ఫ్యాషన్ రంగాలలో అనేక ఉపాధి అవకాశాలు కల్పించడం, మేకప్ ఆర్ట్, స్కిన్ కేర్, హెయిర్ స్టైలింగ్ తదితర రంగాలలో అత్యున్నత టెక్నాలజీని వినియోగించడం డ జ్లర్స్ ప్రత్యేకతలు అని వారు వెల్లడించారు. డజ్లర్స్ మేకప్ స్టూడియో అండ్ అకాడమీ పరిశ్రమలో యువత ప్రయాణానికి తోడ్పడుతూ ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుందని, ఈరంగంలో యువతకు విద్య, అభివృద్ధి లో వారి కళ నెరవేర్చే వేదికగా డజ్లర్స్ నిలుస్తోందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ తల్లిగారైన అనసూయమ్మ ప్రథమ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్ గౌడ్, కాటపాక రమేష్, మాదుగుల చరణ్ గౌడ్, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పాల్గొని అనసూయమ్మకు నివాళులర్పించారు.

## ఘనంగా రమణ బాబు పుట్టినరోజు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బుద్ధి రమణ బాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం సద్గురు సాయిబాబా ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మ, లక్ష్మి, శృతి, హైమావతి, రమ, నవ్య, సతీష్, సత్యనారాయణ, స్వర్ణకుమారి, మేకల బాలకృష్ణ, శివ, మణెమ్మ, శివాజీ, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండువేసవిలో 'మారేపల్లి' పద్యాల పన్నీటిజల్లు!

### విజయవంతంగా ముగిసిన శతావధానం!



రవీంద్రభారతి,మేజర్న్యూస్ : డా.మారేపల్లి షట్వర్ధన్ సంపూర్ణ శతావధానం మండువేసవిలో పద్యాల పన్నీటిజల్లులా సాగింది. ఈ కార్యక్రమం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో మూడురోజుల పటు పండుగ వాతావరణంలా సాగింది. 108మంది ప్రాశ్నికులు పాల్గొన్నారు. డా.మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. యు.దుర్గాప్రసాదరావు(విశ్రాంత న్యాయమూర్తి), పూర్వ వీసీ ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వీసీ ఆచార్య డా.వెలుదండ నిత్యానందరావు, కొత్తూరు గీతామూర్తి(బీజేపీ), ఆచార్య కోట్ల హనుమంతరావు, వనం జ్వాలా నరసింహారావు అతిథులుగా పాల్గొన్నారు. శతావధాని ద్యుమణి బిరుదును శతావధానికి ప్రదానం చేసారు. అరసవల్లి శ్రీదేవి, స్వాతి శ్రీపాదం, రామశర్మ, మంచినీళ్ళ సరస్వతి, ఓంప్రకాశ్, లక్ష్మీమానస, దుగ్గిరాల వాసుదేవరావు, అవుసల భానుప్రకాశ్, కేవీఎన్ ఆచార్య, మారుమాముల దత్తాత్రేయశర్మ,ఎం. వెంకటరమణశర్మ, ఆముదాల మురళి, నారుమంచి వెంకట అనంతకృష్ణలు ఈ వేడుకను నిర్వహించారు.ఈ వేడుకకు డా.కేవీ రమణాచారి (రిటైర్డ్ ఐఏఎస్)గౌరవాధ్యక్షులుగా వ్యవహరించారు.

## దట్టమైన అడవుల్లో మా యాత్ర పుస్తకావిష్కరణ : నర్మదారెడ్డి



ముషీరాబాద్,మేజర్న్యూస్ :వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా , శ్రీసాంస్కృతిక కళాసారథి సింగపూర్, వంశీ ఇంర్నేషనల్ ఇండియా ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో శ్రీవిశ్వావసు ఉగాది వేడుకలు జరిగాయి. ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బీఎస్సీపీఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మెన్ బొల్లినేని కృష్ణయ్య ,సినీగేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డా.వంశీ రామరాజు, తదితర అతిథులు రచయిత్రి నర్మదారెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.'దట్టమైన అడవుల్లో మా యాత్ర ' పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ పుస్తకాన్ని యాత్రా రచయిత్రి నర్మదారెడ్డి రచించారు. ఇది నర్మదారెడ్డి 6వ పుస్తకం! 183దేశాలను ఈ రచయిత్రి పర్యటించారు. సంస్థనిర్వహించిన ఈ వేడుకల్లో జరిగిన కవిసమ్మేళనంలో నర్మదారెడ్డి కవితాగానం చేసారు.నిరంతరం ప్రపంచదేశాలను పర్యటించడం తన హాబీ అని రచయిత్రి నర్మదారెడ్డి పేర్కొన్నారు.



ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మాతృమూర్తి స్వర్గీయ. అనసూయ మొదటి వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి,కిరణ్, కిషోర్ గౌడ్,గోపాల్ ముదిరాజ్ ,బొంగు వెంకటేష్ గౌడ్, కారుకొండ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## దళితరత్న అవార్డును అందుకున్న చింతల రాజేందర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రవీంద్రభారతిలో జరిగిన దళితరత్న అవార్డుల కార్యక్రమంలో చైర్మన్ ఇటుకరాజు చేతుల మీదుగా సికింద్రాబాద్కు చెందిన చింతల రాజేందర్ (బబ్లు)కు దళిత రత్న అవార్డును అందజేశారు.

# ఎవరి ప్రయోజనాల కోసం మళ్లీ భూసేకరణ..?



- అమరావతిలో మరో 44 వేల ఎకరాలు సేకరిస్తున్నారు
- ప్రభుత్వ విద్యాసంస్థలను బాగుచేయకుండా ప్రైవేటుకు భూములా?
- బీఎస్పీ ఏపీ సమన్వయకర్త, మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచందర్ రావు ధ్వజం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: అమరావతి లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం కడతామం టూ,ఏకంగా 44వేల ఎకరాల భూసేకరణకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని రైతుల ప్రయోజనాలకు శరాఘాతమని బీఎస్పీ ఏపీ సమన్వయకర్త, మాజీ డీజీపీ డాక్టర్ జుజ్జవరపు పూర్ణచందర్ రావు మండిపడ్డారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే మళ్లీ భూసేకరణ చేస్తున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉన్న భూమిని సమర్థవంతంగా అభివృద్ధి చేస్తే, దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న 288 మంది రైతులకు లాభం కలుగుతుంది. ప్రభుత్వం కార్పొరేట్ అవసరాలపై దృష్టి పెడుతూ, రైతుల భవిష్యత్తును పూర్తిగా విస్మరించడం బాధాకరం అని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న 60 వేల ఎకరాల భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలని, మళ్లీ రాజధాని అమరావతికే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.వ్యవస్థలను బాగు చేస్తారని పాలకులను ఎన్నుకుంటే,మరింత అవస్థల పాలు చేస్తున్నారు. ప్రభుత్వం తమకు నమ్మకమైన పత్రికకు ఒక లీక్ ఇచ్చింది.అందుకే కనీసం కొన్ని విషయాలు తెలుస్తున్నాయి. అమరావతికి ఇప్పటికే 54 వేల ఎకరాల భూమి ఉంది. అది చాలదన్నట్లు మరో 44 వేల ఎకరాలు సేకరిస్తున్నారు.ఒక అంతర్జాతీయ విమానాశ్రయం, దానికి 5-7వేల ఎకరాలు కావాలట. విజయవాడ, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాలు న్నాయి. భోగాపురంలో 2,700 ఎకరాల్లోనే కడుతున్నారు. మరి ఇక్కడ 5-7 వేల ఎకరాలు ఎందుకు? ఇదంతా చూస్తే పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందాన్నరు . హైదరాబాద్‌లో 5,200 ఎకరాల్లో విమానాశ్రయం ఉంటే, అందులో వాడుతున్నది 750 ఎకరాలు మాత్రమే. అందులో నే టెర్మినల్స్ అన్నీ ఉన్నాయి. 2.8 కోట్ల మంది ప్రయాణికులు దీన్ని వాడుతున్నారు. వీరు కాక 4.2 కోట్ల మందికి సరిపడగా ఆ విమానాశ్రయం ఉంది. అమరావతిలో 2 కోట్ల మంది ప్రయాణికులు రావాలన్నా కనీసం 40 సంవత్సరాలు పడుతుంది. మరి అమరావతి విమానాశ్రయానికి 5-7వేల ఎకరాలు ఎందుకు అన్నారు? పక్కనే ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని విస్తరిస్తే సరిపోతుంది కదా? ఇన్నివేల ఎకరాలు తీసుకుంటే రైతులంతా ఏమైపోతారు? అని ప్రశ్నించారు.ఎవరికోసం ఈ నగరాల నిర్మాణం? కార్పొరేట్ సంస్థల కోసమా.. మీ కోసమా? చంద్రబాబు తర్వాత లోకేష్, ఆయన తర్వాత దేవాన్ష్ కోసమే ఈ ఎయిర్ పోర్టు కడుతున్నారా? ఉన్న విద్యాసంస్థలను బాగుచేయకుండా,ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తారట.ధనికులే చదువుకోవాలి, పేదలు చదువుకోకూడదా? నరమాంస భక్షకులే ప్రజలకు రక్షణ కల్పిస్తారన్నట్లు గా పీ4 పథకం కనిపిస్తోంది. ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బాగుచేయాలని,వాటిల సిబ్బందిని నియమించాలంటూ బీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఉద్యమిస్తాం అన్నారు. జగన్, చంద్రబాబు చేసే అక్రమాలు, పబ్లిసిటీ స్టంట్‌ను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈసారి ఐదేళ్లు వారు ఆగే పరిస్థితి లేదు. త్వరలోనే గుంటూరు ప్రాంతంలో భారీ బహిరంగసభ నిర్వహించి, ఈ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం అని పిలుపునిచ్చారు. ఏపీలో పబ్లిసిటీ తప్ప పాలన లేదు. 34% నామినేటెడ్ పోస్టులు బీసీలకు ఇస్తామని మంత్రివర్గ సమావేశంలో చెప్పారు. బీసీల రక్షణకు చట్టం చేస్తామన్నారు. అది ఇంతవరకు చేయలేదు. అసలు బీసీలకు ఇవ్వాల్సింది కూడా 52%. టీడీపీ అనేది బీసీల పార్టీ కాదు.చివరకు కమ్మరైతులు కూడా వీరి విధానాల వల్ల ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం అనేది ప్రజలకు కావల్సింది చేయాలి గానీ తనకు.. తన కుటుంబానికి కావల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇప్పటికి మూడుసార్లు ఓడిపోయారు. మరోసారీ ఆయనకు ఓటమి తప్పదు" అని డాక్టర్ పూర్ణచంద్రరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మాజీ డైరెక్టర్ వందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై మే 20న దేశవ్యాప్త కార్మిక సమ్మె

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చి , యజమాన్యాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతానికై హైదరాబాదు నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను మరొక మారు బానిసత్వంలోకి తీసుకు వెళ్లే పద్ధతుల్లో నూతన కార్మిక చట్టాలను తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ఉదాహరణగా గతంలో రైతు చట్టాలను మార్చేందుకు ప్రయత్నించి విఫలమైందని , ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచి లేబర్ కోడ్లను వెనక్కి పంపేందుకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాల్సి ఉన్నదని వారు తెలియజేశారు.కార్మికుల్ని, ప్రజల్ని చైతన్య పరిచేందుకు ఈనెల 19వ తేదీన కోటి ప్రాంతంలో,మే 6వ తేదీన సికింద్రాబాద్ ప్రాంతంలో, మే 10వ తేదీన అమీర్పేట్ ప్రాంతంలో విస్తృతంగా కరపత్రాలు పంచి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మీ 13వ తేదీన



సెంట్రల్ లేబర్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని, మే 18 వ తేదీన హైదరాబాద్ నగరవ్యాప్తంగా బైక్ ర్యాలీలను నిర్వహించి మే 20వ తేదీన ఇందిరా పార్క్ లో భారీ బహిరంగ సభను కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షత వహించగా సిఐటియు నగర అధ్యక్షులు జె కుమారస్వామి, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, ఐ ఎఫ్ టి యు నగర నాయకులు అరుణ, శివ బాబు, ఏ ఐ యు టి యు సి నాయకులు భరత్, టిఎన్టియుసి నాయకులు రత్నం, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విల్లా వెర్డే, ఉబర్ లగ్జరీ విల్లా హైటెక్ సిటీ - సైబర్ సిటీ బిల్డర్స్, డెవలపర్స్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో విల్లా వెర్డే అనేది సైబర్‌సిటీ డెవలపర్స్ యొక్క ఉబర్-లగ్జరీ విల్లా ప్రాజెక్ట్, ఇది 13.4 ఎకరాల అభివృద్ధి ప్రాంతంలో 300 నుండి 440 చదరపు గజాల వరకు 89 అద్భుతంగా రూపొందించబడిన విల్లాలను కలిగి ఉంది. ఈ ప్రాజెక్ట్‌లోని అన్ని విల్లాలు ప్రతి విల్లాకు కనీసం 3 కార్ పార్కింగ్‌లు మరియు టెర్రస్ స్విమ్ స్పా వంటి సాటిలేని లగ్జరీను అందిస్తాయి. విల్లా వెర్డే జాగ్రత్తగా క్యూరేటెడ్ చేయబడిన 15ం ఇండోర్ సౌకర్యాలు మరియు 35ం అవుట్‌డోర్ సౌకర్యాలను 1.4 ఎకరాల బహిరంగ ప్రదేశంలో విస్తరించి అందిస్తుంది. 7500ం బలమైన సైబర్ సిటీ కుటుంబానికి కలల గృహాలు మరియు ఆనందాన్ని అందించడంలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సైబర్ సిటీ వేడుకలు జరుపుకుంది. 2025లో ప్రారంభించబడుతున్న విల్లా వెర్డే మరియు మరో 2 ప్రాజెక్టులు సైబర్ సిటీ కుటుంబానికి చిరస్మరణీయ సందర్భం యొక్క విస్తృత వేడుకగా నిలుస్తాయి అని తెలిపారు.



# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

## కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ కాల నీలో రూ 39.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాకారంతో గౌతంనగర్ డివిజన్ సమగ్రా భివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కాలనీలను ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నానని ఆమె చెప్పారు. ప్రధానం గా సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాలు తదితర కనీస సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా కల్పిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, జ్యోతినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతి నిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ లీడర్ అవార్డులకోసం....



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అనతి కాలంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయాల్లో విశ్వకర్మల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విశ్వకర్మ నాలెడ్ సెంటర్ విశేషంగా కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో నాయకత్వ లక్షణాలు కలిగిన విశ్వకర్మల్ని గుర్తించి గౌరవించుకునేందుకు విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ లీడర్ అవార్డ్స కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు దాదాపు 14 రాష్ట్రాల నుండి ఏడేళ్లలో 415 మందికి విశ్వకర్మ లెజెండ్ మరియు లీడర్ అవార్డ్స అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మే 25 ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1.30 వరకు నిర్వహించబడుతుందని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీల నుండి ముఖ్య నేతలు అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ గా పోటీ చేయాలనుకునే అభ్యర్థులందరూ తమ వివరాలతో కచ్చితంగా పోటీ చేయనున్నట్టు స్థానిక విశ్వ బ్రాహ్మణ ప్రతినిధుల హామీ పత్రాన్ని జత చేసి పంపించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 30 లోగా మీ నామినేషన్ 9666435426 కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీ శాంత అపార్ట్మెంట్ లైన్ లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు పర్య టించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... మల్కాజిగిరి మాజీ మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు ఈ కాలనీలో జీహె చ్ఎంసీ ఆధ్వర్యంలో రూ 24 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఫరీద్, సీనియర్ నాయకులు కన్నె మల్ల నాగరాజు, బి.మోహన్ రాజ్, పివి సత్య నారాయణ సిరిగిరి రాజు, శ్రీరామ్ యాదవ్, నవీన్, రాము, జన్నయ్య, ప్రభాకర్, ఇస్తార్, సాయి, మనోజ్, శంకర్, విక్కీ, విజయ, లక్ష్మ మ్మ, కాలనీవాసులు బిఎస్ఎన్ రాజు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## 12వ రోజు విజయవంతంగా కొనసాగుతున్న జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పాదయాత్ర బాచుపల్లి సాయి నగర్ 21వ డివిజన్లో విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరిగింది. ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది. రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలల్లో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచం రమ, రజక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నవ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయక వ్యక్తులకు వైశ్య అచీవర్స్ అవార్డ్స్

అమీర్ పేట,మేజర్ న్యూస్: వివిధ రంగాల్లో విశేష కృషితో పాటు తమ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న స్ఫూర్తిదాయక వ్యక్తిత్వాలను వైశ్య అచీవర్స్ అవార్డ్స్‌తో గౌరవించనున్నట్లు సంస్థ యాజమాన్యం ప్రకటించింది.వైశ్య అచీవర్స్ అవార్డ్స్ విభిన్న రంగాల్లో ఉన్నత స్థాయిని చేరుకోవడమే కాకుండా సమాజహితం కోసం వినూత్న కార్యక్రమాలను చేపడుతున్న వారికి అద్భుత వేదికను అందించనుంది.ఈ అవార్డు పొందిన వ్యక్తులు లేదా సంస్థలు భవిష్యత్తు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం, మార్కెటింగ్, తమను తాము, వారి బ్రాండ్‌ను ఉన్నత స్థాయికి చేరుకునేలా బ్రాండింగ్ చేయడం వంటివి అదనపు ప్రయోజనాలను పొందుతారని అవార్డ్స్ కమిటీ వెల్లడించింది.ఈ విషయమై కమిటీ సభ్యులు మాట్లాడుతూ అవార్డులను సామాజికంగా విద్య,వైద్యం,సినిమా,క్రీడలు, వ్యాపారం,టెక్నాలజీ,ఇన్నోవేషన్,సామాజిక సేవ వంటి 18 విభిన్న విభాగాలకు చెందిన అంశాల్లో ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా భవిష్యత్ ఆవిష్కర్తగా ( ఇన్నోవేటర్ ఆఫ్ టుమారో) ప్రత్యేక జ్యూరీ అవార్డును సైతం అందిస్తున్నామన్నారు.అవార్డుల విభాగాల్లో భాగంగా..లెగసీ – లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, లైఫ్ సేవర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్, విశ్వకర్మ అవార్డు – విజనరీ ఇన్ఫ్రా లీడర్ ఆఫ్ ఇయర్, ఇన్నోవేషన్ అవార్డు,మాస్టరీ అవార్డు,టార్చ్ బేరర్ అవార్డు, ట్రైల్‌బ్లేజర్ అవార్డు,ఎన్ఆర్ఐ బీకాన్ అవార్డు,యంగ్ స్టార్ ప్రాడిజీ అవార్డు,ఏఐ నెక్సస్ అవార్డు, కర్మ యోధ అవార్డు,గురు బ్రహ్మ అవార్డు, చిత్రగుప్త అవార్డు,గ్లోబల్ ఐకాన్ అవార్డు, కథా నాయక్/కథా నాయకి,ఛాంపియన్ అవార్డు,టెక్ అవార్డు,ఎన్జీఓ ఇంపాక్ట్ అవార్డులను అందించనున్నామని వెల్లడించారు.



వైశ్య అచీవర్స్ అవార్డ్స్ 2025 కమిటీ...

కమిటీ చైర్మనుగా వాసవి బిజినెస్ గ్రూప్ వ్యవస్థాపకుడు మాదిపడిగే రాజు,బోర్డు డైరెక్టర్లుగా ఎస్ఆర్ఎస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మేడా నరేష్,సీజన్స్ హాస్పిటల్ వ్యవస్థాపకురాలు డీఆర్.జగన్నాథ్ జైనా, బేగంపేటలోని స్మైల్ మైల్స్ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల,ఎస్కేపీ అడ్వైజరీ గ్రూప్ సీఈఓ పబ్బిసెట్టి శివ కుమార్,డైరెక్టర్ నీమాక్స్ గ్రూప్ డాక్టర్ నీలిమ వేముల, వజ్ర ఈవెంట్స్ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్, మెడుసా ఫ్యాషన్ కో, ఫెసిల్ ఇంగ్లీష్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సంతోష్ చెగు, సృజన్ జ్యువెల్లర్స్ వ్యవస్థాపకులు కోలిపర రవి కుమార్,ఐవన్డీవైయుజీ కోల్డ్–ప్రెస్డ్ ఆయిల్స్,నేచురల్ ప్రొడక్ట్స్ వ్యవస్థాపకులు యెలోజ్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ పోలిస్టిక్ ఆసుపత్రి సహకారంతో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వయోవృద్ధులు వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఒక వైద్యులు, ఇద్దరు నర్సులు, ఒక కోఆర్డినేటర్ ఆసుపత్రి తరపున వైద్య పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. పాపారావు ఈ వైద్య శిబిరానికి పూర్తి సహకారం అందించారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చుడిబజార్ బల్దియా కార్యాలయంవద్దగల డా. అంబేద్కర్ విగ్రహానికి డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మ,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఓంప్రకాష్ సింగ్,బజరంగ్ గోప్,చంద్రశేఖర్,అర్జున్ తదితరులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్,పెన్నులను ఆయన పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జి. లక్ష్మినారాయణ,ఎం.మహేష్‌బాబు,రమేష్ చౌగ్లే,ఎం. ప్రేమ్‌కుమార్,సి. బాబు,ఎం. దర్శన్, సి.శ్రీను, వై.ఏశ్వంత్‌కుమార్,ఏ.రాజు, యాదగిరి,సి.సత్యనారాయణ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.



## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26 వార్డ్ ప్రశాంతి నగర్ లోని గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజ్, పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళి సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, బాలకృష్ణ, అల్లాడి మహేష్, మేకల బాలకృష్ణ, కాలనీవాసులు ఎన్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్ లను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వాన శుభ పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ రఘూవేంద్ర రావు, శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 17వ నుంచి 21వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ప్రభావవంతమైన నాయకత్వంపై కార్యశాల

## ఎంబీఏ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్న పరిశ్రమ నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, తమ ఎంబీఏ విద్యార్థుల కోసం ప్రభావవంతమైన నాయకత్వం (ఎఫెక్టివ్ లీడర్ షిప్)పై పరివర్తన కలిగించే మూడు రోజుల అనుభవపూర్వక కార్యశాలను ఇటీవల విజయవంతంగా నిర్వహించింది. విశ్లేషణాత్మక, అనుభవపూర్వక అభ్యాస పద్ధతుల ద్వారా విద్యార్థుల నాయకత్వ సామర్థ్యాలను మరింతగా పెంచడం ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యం. పాఠ్యాంశాలు, వాస్తవ ప్రపంచంలో జరుగుతున్నది– రెండింటిపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కార్యశాల స్వీయ–అవగాహన సాధనాలు, భావోద్వేగ మేధస్సు శిక్షణ, నాయకత్వ శైలి విశ్లేషణ, ముఖాముఖి అనుకరణలు, సినిమాటిక్ కేస్ స్టడీస్ లను అందించింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిపై లోతైన అవగాహనను పెంపొందించేలా దీనిని రూపొందించారు. స్వీయ అవగాహన, వ్యక్తిత్వ అంతర్దృష్టులను పెంపొందించేలా ఎంబీటీఐ, బిగ్ ఫైవ్ పర్సనాలిటీ టెస్ట్, జోహారీ విండో, ఎడ్గార్ స్కీన్ కెరీర్ యాంకర్స్ వంటివి విద్యార్థులు వారి ప్రధాన లక్షణాలను, ప్రేరణాత్మక అంశాలను అన్వేషించడానికి వీలు కల్పించాయి. భావోద్వేగ మేధస్సు అభివృద్ధి కోసం స్వీయ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, సానుభూతి తో కూడిన నాయకత్వంపై కేంద్రీకృత సెషన్ లు, ఇంటరాక్టివ్ కేస్ స్టడీస్ అందించారు. నాయకత్వ శైలి అన్వేషణ కోసం డేనియల్ గోల్మాన్ ఆరు



నాయకత్వ శైలులతో కూడిన ఫ్రేమ్ వర్క్ ను ఉపయోగించి, రోల్ ప్లేలు, ఆడియో విజువల్ వ్యాయామాలు, దృశ్య ఆధారిత అభ్యాసం ద్వారా వారి ప్రత్యేకమైన నాయకత్వ విధానాన్ని కనుగొన్నారు. సినిమా ఆధారిత అభ్యాసం ద్వారా, చక్ దే ఇండియా, మైదాన్ వంటి చిత్రాలను ప్రదర్శించి, నిజ జీవిత ప్రేరేపిత కథనాలలో చిత్రీకరించిన నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి, వాటిని మూల్యాంకనం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. పీపాల్ హెచ్ఆర్ అసోసియేట్స్ వ్యవస్థాపకుడు పి.వి.కృష్ణారావు, ఎన్టీపీసీ మాజీ జీఎం (హెచ్ఆర్) వి.శివప్రసాద్, స్వతంత్ర కన్సల్టెంట్ వి.ఎల్.ఎన్.రావు వంటి ప్రముఖుల బృందం ఈ కార్యశాలను నిర్వహించింది. బీస్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పర్యవేక్షణలో, అధ్యాపకులు డాక్టర్ పి.నాగప్రియ, డాక్టర్ మోను సింగ్, డాక్టర్ మీరా పీతాంబరన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సామాజిక బాధ్యత, సమర్థత, ముందు చూపు గల నాయకులను రూపొందించడంలో గీతం నిబద్ధతకు ఈ కార్యశాల ఓ నిదర్శనంగా నిలుస్తుంది.

# భారతీయ భాషా సమ్మాన్ యువ పురస్కారం

**- ఎంపికైన డా. గిన్నారపు ఆదినారాయణ**



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవి, రచయిత, విమర్శకుడు డా. గిన్నారపు ఆదినారాయణ కు కోల్ కత్తా లోని భారతీయ భాషా పరిషత్ 2025 సంవత్సరానికి గాను యువ పురస్కారాన్ని ప్రకటించారు. తెలుగు భాష సాహిత్య పరిశోధన, సృజనాత్మక సాహిత్య రంగంలో కృషి చేసినందుకు గాను ఈ పురస్కారాన్ని ప్రకటించడం జరిగింది. ప్రధానోత్సవం మే 01, 2025 కోల్ కత్తా లో జరుగుతుంది. ఈ మేరకు భారతీయ భాషా పరిషత్ అధ్యక్షురాలు డాక్టర్ కుసుమ్ ఖేవాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# దేశంలోనే తొలి గేర్డ్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్ తయారీ కేంద్రంగా మేటర్ కంపెనీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :వేగవంతమైన తయారీ, స్థిరమైన చలనశీలత లక్ష్యంగా భారతీయ ఇన్నోవేషన్ సంస్థ మేటర్ కంపెనీ తన తొలి అంతర్జాతీయ స్థాయి మ్యానుఫాక్చరింగ్ హబ్‌ను గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని చంగోదర్‌లో ప్రారంభించింది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ ఈ తయారీ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కేంద్రం, భారతదేశం విద్యుత్ వాహనాల రంగంలో నూతన ఒరవడిని సృష్టించే దిశగా కీలకంగా మారనుంది. ప్రపంచంలోనే తొలిసారిగా గేర్లు కలిగిన విద్యుత్ మోటార్‌బైక్ ు మేటర్ ఎరా ఉత్పత్తి ద్వారా మేటర్, స్థిరమైన భవిష్యత్తు మొబిలిటీని లక్ష్యంగా పెట్టుకుంది. 2.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించిన ఈ తయారీ కేంద్రం, ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడింది. ఇందులో పవర్‌ప్యాక్, పవర్‌ట్రైన్, వాహన అసెంబ్లీ లైన్లు, కఠిన పరీక్షల కోసం ప్రత్యేక టెస్ట్ ట్రాక్ కూడా ఏర్పాటు చేశారు. వర్టికల్ ఇంటిగ్రేషన్, లీన్ మానుఫ్యాక్చరింగ్ నిబంధనలపై ఆధారపడి పనిచేస్తున్న ఈ కేంద్రం అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఉత్పత్తిని నిర్ధారిస్తుంది. ప్రస్తుతం ఒకే షిఫ్ట్‌లో రోజుకు 25 వాహనాల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం, దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు భవిష్యత్తులో ఏడాదికి 1,20,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించనుంది. మేటర్ ఎరా త్వరలో అనేక నగరాల్లో విక్రయానికి అందుబాటులోకి రానుంది.ఈ సదుపాయం ద్వారా మేటర్, ఎలక్ట్రిక్ వాహనాల పవర్‌ట్రైన్‌లు మరియు బ్యాటరీలలో ఆవిష్కరణను మెరుగుపరచాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం స్థిరమైన మొబిలిటీ దిశగా వేగంగా కదులుతున్నదానికి ఇది చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంకల్పబద్ధంగా మేటర్ గిర్ అడవిలో అడవి సంరక్షకులకు ఒక ఎరా మోటార్‌బైక్‌ను అందిస్తోంది. ఈ నిశ్శబ్ద, శూన్య ఉద్గార వాహనం గస్తీ సామర్థ్యాన్ని పెంచి, అడవి జీవులకు వ్యాధి వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడుతుంది. "మేక్ ఇన్ ఇండియా", "ఇన్నోవేట్ ఇన్ ఇండియా" వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా, మేటర్ తయారీ కేంద్రం వైబ్రెంట్ గుజరాత్ 2022 ఎంవోయూ కింద వచ్చే మూడు సంవత్సరాల్లో 2,000కు పైగా ఉద్యోగాలు సృష్టించనుంది.ఈ సందర్భంగా మేటర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ మోహల్ లాల్‌భాయ్ మాట్లాడుతూ, "ఈ మార్పు సందర్భం మేటర్ మరియు భారతదేశ ఈవీ వ్యవస్థకు ఒక మైలురాయి. మేము టెక్నాలజీ మరియు ఆవిష్కరణల ద్వారా మొబిలిటీని తిరిగి నిర్వచించాలన్న మా కల ఈ కేంద్రంలో ప్రతిబింబిస్తోంది" అని తెలిపారు. అలాగే వ్యవస్థాపకుడు మరియు సివోవో అరుణ్ ప్రతాప్ సింగ్ పేర్కొంటూ, "ఈ సదుపాయ ప్రారంభం మా నూతన ఆలోచనలు మరియు వినియోగదారుడిని కేంద్రంగా ఉంచిన అభివృద్ధి లక్ష్యానికి తార్కాణం. మేము 'స్వర్ణిమ్ భారత్': వారసత్వం మరియు అభివృద్ధి స్ఫూర్తిని గౌరవంగా ముందుకు తీసుకెళ్తున్నాము" అని వివరించారు.

# ప్రజా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**-కూలదొయడానికి ఆర్థిక వనరులు ఇస్తామన్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలి - రాజ్యాంగాన్ని అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు -కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు కు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కోత ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు. తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి అన్నారు. ఇలాంటి ప్రకటనలు అవినీతివరమైన నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో మొట్టమొదటి రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన ప్రముఖ రోబోటిక్ మోకాలు సర్జన్ డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో మొట్టమొదటి (బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటి) రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను కేర్ హాస్పిటల్స్లో కన్సల్టెంట్ రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జన్ మరియు ఎస్ జి ఆర్థో కేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి విజయవంతంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన విశేషాలను తెలియజేయటానికి మంగళవారం హైదరాబాద్లోని ప్రెస్ క్లబ్ లో ఒక సమావేశం నిర్వహించారు.
విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్స్లో అత్యంత సంక్లిష్టమైన ఈ కేసుకు విజయవంతంగా చికిత్స చేశామని డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి చెబుతూ 50 ఏళ్ల రోగికి అత్యంత సవాలుతో కూడిన వైద్య చరిత్ర ఉందన్నారు. సాంప్రదాయపరంగా చూస్తే, అటువంటి కేసులకు 18 నెలల కాలంలో పలు మార్లు శస్త్రచికిత్సలు అవసరమవుతాయి, వీటిలో ఇంప్లాంట్ తొలగింపు, వైకల్య దిద్దుబాటు చివరికి కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విధానాలు అనుసరించాల్సిన అవసరం లేకుండానే అధునాతన వెలిస్ రోబోటిక్ సిస్టమ్ను ఉపయోగించి రోగి వైకల్యాన్ని విజయవంతంగా సరిదిద్దామన్నారు. ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్ను తొలగించాల్సిన అవసరం లేకుండా ఒకే ప్రక్రియలో మొత్తం మోకీలు మార్పిడిని నిర్వహించామని ఆయన చెబుతూ ఈ వినూత్న విధానం ఫలితంగా రోగి గణనీయంగా వేగంగా కోలుకోవడం జరిగిందన్నారు.
ఈ సమావేశంలో డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి శస్త్రచికిత్స చేసిన తీరును ప్రదర్శించారు. ఆర్థోపెడిక్స్లో ఉపయోగించిన అధునాతన పద్ధతులు, రోబోటిక్ సాంకేతికత యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని వివరించారు. వైద్య చికిత్స లో ఇది ఒక ముఖ్యమైన పురోగతి అని ఆయన వెల్లడిస్తూ రోబోటిక్ టెక్నాలజీ సాంప్రదాయ శస్త్రచికిత్స యొక్క పరిమితులను అధిగమించిందన్నారు. రోగి యొక్క ప్రత్యేకమైన శరీర నిర్మాణ శాస్త్రానికి అనుగుణంగా ఖచ్చితత్వంతో చికిత్స చేయటానికి ఈ విధానం తమకు వీలు కల్పించిందన్నారు.

# ఇ థేమ్స్ వాణిజ్య విద్యాసంస్థ కేపీజీఎం భాగస్వామ్యం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ వాణిజ్య విద్యాసంస్థ ఇథేమ్స్ బిజినెస్ పాఠశాల దేశంలోని ప్రముఖ సలహాదారుల సంస్థ కేపీజీఎం సంస్థతో విద్యా కార్యక్రమాల నిర్వహణ కోసం సంధి చేసుకున్నది. ఈ సంధి ద్వారా విద్యార్థులకు పరిశ్రమకు అనుకూలంగా రూపొందించిన, నూతన ధోరణులకు అనుగుణంగా ఉండే విద్యా తరగతులు అందించనున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా కేపీజీఎం సంస్థ, విద్యా భాగస్వామిగా పాత్ర వహించి, పన్నులపై వాణిజ్య విద్య, ఆర్థిక లెక్కలపై వాణిజ్య విద్య, వ్యాపార విశ్లేషణలు, పెట్టుబడి మైదానాలు మరియు పెట్టుబడి బ్యాంకింగ్, గణాంక విజ్ఞానం, మాయాజాల భద్రత వంటి కోర్సుల బోధనకు మద్దతు ఇస్తుంది. ఈ విద్యా తరగతులు విద్యా నిపుణుల జ్ఞానాన్ని పరిశ్రమ నైపుణ్యాలతో మిళితం చేస్తూ, విద్యార్థులకు ప్రాయోగిక అనుభవం, నైపుణ్య శిక్షణ, పరిశ్రమ నిపుణుల మెంటార్‌షిప్ లాంటి అవకాశాలను కల్పిస్తాయి. తద్వారా విద్యార్థులు తాము కోరే ఉద్యోగాల్లో పోటీకి తగినంతగా సిద్ధమవుతారు. ఈ సందర్భంగా కేపీజీఎం సంస్థలో విద్యా మరియు నైపుణ్య అభివృద్ధి విభాగం నేత నారాయణన్ రామస్వామి మాట్లాడుతూ, ఇప్పటి ఉద్యోగ రంగం నిరంతరం మారిపోతున్నది. అందువల్ల యువత తాజా ధోరణులు, నైపుణ్యాలను నేర్చుకోవడం ఎంతో అవసరం. ఈ కోర్సులు విద్యార్థులను రేపటి ఉద్యోగాలకు సిద్ధం చేస్తాయి, అన్నారు. ఇథేమ్స్ పాఠశాల అధినేత కాళీ ప్రసాద్ గాదిరాజు మాట్లాడుతూ కేపీజీఎం సంస్థతో సంధి వల్ల మా విద్యార్థులు ప్రస్తుత పరిశ్రమకు అనుగుణమైన విజ్ఞానాన్ని సంపాదించగలుగుతారు. ప్రాథమిక అధ్యయనంతో పాటు నైపుణ్యాల అభివృద్ధికి ఇది దోహదపడుతుంది. గ్లోబల్ సంస్థలతో పోటీ చేసే నైపుణ్యాలు వీరిలో పెరుగుతాయి, అని అన్నారు. ఈ సంధి ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణ, నాయకత్వ లక్షణాలు, విశ్లేషణాత్మక ఆలోచనల పెంపకానికి మార్గం సుగమమవుతుందని సంస్థలు తెలిపాయి.

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకమని, కాలనీల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, అప్పుడే కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం ఎంతో కీలమని అన్నారు. అనంతరం కాలనీలో నెలకొని ఉన్న దోమల బెడద, రోడ్లపై మురుగునీటి ప్రవాహం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కె. సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సందీప్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, కోశాధికారి రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పి.వేణు, మాధవ చారి, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు అరిగేలా తిరుగున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు






కాప్రా:మేజర్ న్యూస్:నాలుగేండ్లు పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి (ఎల్ ఆర్ ఎస్)కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన దరఖాస్తు దారులకు నిరాశే ఎదురవుతుంది. గత కొన్ని రోజులుగా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంకు తమ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని మల్లాపూర్ సూర్యనగర్ కాలానికి చెందిన దొడ్డి నరసింహ తోపాటు పలువురు దరఖాస్తు దారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి 25 శాతం రాయితీ ప్రకటించడంతో ఫీజు చెల్లించేందుకు ముందుకు వస్తున్న అధికారులు అందుబాటులో ఉండడంలేదని వాపోతున్నారు. కార్యాలయాని పలు సాంకేతిక లోపంతో దరఖాస్తుల్లో తప్పులను సవరించడానికి అవకాశం అన్న అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణకు మరో పదిహేను రోజులు మాత్రమే గడువు ఉండడంతో దరఖాస్తు దారుల్లో ఆందోళన గురవుతున్నారు. ఉన్నతాధికారుల సమన్వయ లోపం, కింది స్థాయి అధికారి నిర్లక్ష్యంతో దరఖాస్తు దారులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు దరఖాస్తు దారులనుంచి ఒత్తిడి పెరుగుతుందనే కారణం, భయంతో వరుస సెలవుల్లో అధికారులు కావాలనే వెళ్లిపోయారని పలువురు దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. ఇంతలా జరుగుతున్న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చూసి చూడనట్లుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు సిఎం రేవంత్ రెడ్డి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు సిఎం రేవంత్ రెడ్డి అని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం లబ్దిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం. తెలంగాణ రైతాంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42శాతం రిజర్వేషన్. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జీర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్, సతీష్, లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, రవి చారి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రాలలో ఒకటిగా కమల హాస్పిటల్



అమీర్ పేట,మేజర్ న్యూస్:హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (%టుజు%) కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్... భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడింది. ఈ గుర్తింపు తలసేమియా,సికిల్ సెల్ డిసీజ్ తో సహ హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ,విద్య,పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్‌వర్క్‌లో చేర్చబడుతుంది. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది. ఈ ప్రతిష్ఠాత్మక ఎంపిక ప్రపంచ ప్రఖ్యాత నిపుణులు నిర్వహించిన కఠినమైన,బహుళ-దశల అంతర్జాతీయ ఎంపిక ప్రక్రియ ఫలితంగా జరిగింది,ఇందులో భాగంగా కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రస్తుతం నేతృత్వంలోని శక్తివంతమైన ప్రపంచ వేదికలో చేరింది. ఇది వ్యాధి తీవ్రత,భారం ఎక్కువగా ఉన్న దేశాలలో సమగ్ర సంరక్షణను మెరుగుపరచడానికి, వైద్య శిక్షణను బలోపేతం చేయడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. ఈ ప్రకటన సందర్భంగా రితేష్ దేవ్వా,శివరతన్, రత్నావళి కొత్తపల్లి, డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, డాక్టర్ సుమన్ జైన్,అలీమ్ బేగ్,మొహమ్మద్ అమీన్ ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రొఫెసర్ ఆంటోనియో పిగా, ప్రొఫెసర్ డిమిట్రియోస్ ఫార్మాకిస్‌తో కూడిన నిపుణుల బృందం అధికారిక ఆన్-సైట్ పరిశీలన చేసింది. వారి తనిఖీలో హైదరాబాద్‌లోని కమలా హాస్పిటల్ %ఏd% రీసెర్చ్ సెంటర్,న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్, నోయిడా ఉన్నాయి.

# కావిటీస్ దంత క్షయం

## డాబర్ రెడ్ పేస్ట్ తో నివారణ సంరక్షణ, ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా

హైదరాబాద్, మేజర్ న్యూస్: నోటి ఆరోగ్య సమస్యలు, దంతక్షయం పిల్లలను, పెద్దలను ప్రభావితం చేస్తున్నాయని ఎండీఎస్, పీహెచ్డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా తెలిపారు. పేలవమైన నోటి పరిశుభ్రత అలవాట్లు, పునరుత్పాదక ఆహారాలు కార్బొనేటెడ్ పానీయాల వినియోగం ఈ పెరుగుతున్న సమస్యకు గణనీయంగా దోహదం చేస్తాయి. దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయడం నొప్పి, అసౌకర్యం, దంతాల నష్టం ఖరీదైన చికిత్సల అవసరానికి దారితీస్తుంది. కావిటీస్ యొక్క ప్రాబల్యం సమర్థవంతమైన నివారణ వ్యూహాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. చికిత్స చేయని కుహరాలు పురోగమిస్తాయి, ఇది దంతాల గడ్డలు ముఖ ఇన్ఫెక్షన్లు వంటి మరింత తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. కావిటీస్ దంత క్షయాన్ని నివారించడం సరైన సంరక్షణతో ప్రారంభమవుతుంది. లవంగం, వేప అల్లం వంటి ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ ఫలకం నిర్మాణం బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా సహజ రక్షణను అందిస్తుంది.

కావిటీస్ దంత క్షయం యొక్క సాధారణ కారణాలు: దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియా యొక్క అంటుకునే చిత్రం అయిన దంత ఫలకం వల్ల కుహరాలు అభివృద్ధి చెందుతాయి. ఈ బ్యాక్టీరియా చక్కెర పిండి పదార్థాలపై వృద్ధి చెందుతుంది, ఎనామెల్ను నాశనం చేసే ఆమ్లాల ను ఉత్పత్తి చేస్తుంది. తగినంత బ్రష్ చేయకపోవడం ఫ్లోసింగ్ ఫలకం పేరుకుపోవడానికి అనుమతిస్తుంది, దంతాల క్షయాన్ని వేగవంతం చేస్తుంది. చక్కెర స్నాక్స్, ముఖ్యంగా, బ్యాక్టీరియా కు సులభంగా లభించే ఆహార వనరును అందిస్తాయి, కావిటీలకు దారితీసే ఆమ్ల ఉత్పత్తికి ఆజ్యం పోస్తాయి. కుహరం అభివృద్ధిలో చక్కెర వినియోగం యొక్క ఫ్రీక్వెన్సీ ఒక కీలక అంశం. భోజనాల మధ్య తరచుగా అల్పాహారం, ముఖ్యం గా చక్కెర ఆహారాలపై, దంతాలను పదేపదే ఆమ్లానికి గురి చేస్తుంది, ఇది క్షీణించే ప్రమాదాన్ని పెంచుతుంది.

కావిటీస్ నివారణకు ఆయుర్వేద ప్రయోజనం: కుహరాలను నివారించడానికి సమగ్ర విధానం అవసరం. లవంగం, వేప అల్లం వంటి పదార్థాలు సాంప్రదాయకంగా వాటి యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల కోసం ఉపయోగించబడుతున్నాయి. ఈ సహజ అంశాలు బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఫలకం ఏర్పడటాన్ని నిరోధించడానికి చిగుళ్ళ ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఉదాహరణకు, లవంగం నూనె సాంప్రదాయ వైద్యంలో దాని అనాల్జేసిక్ లక్షణాల కోసం ఉపయోగించబడింది. వేప వివిధ నోటి వ్యాధికారక క్రిములకు వ్యతిరేకంగా యాంటీ బాక్టీరియల్ చర్యను ప్రదర్శించింది. అల్లం దాని శోథ నిరోధక ప్రభావాల కోసం అధ్యయనం చేయబడింది. డాబర్ రెడ్ పేస్ట్, ఈ సమయం-పరీక్షించిన పదార్థాలతో సమృద్ధిగా ఉంటుంది, ఇది సహజంగా కావిటీస్ ను నివారించడానికి సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. అదనంగా, డాబర్ రెడ్ పేస్ట్ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ పొందింది, ఇది విశ్వసనీయ నోటి సంరక్షణ ఉత్పత్తిగా దాని విశ్వసనీయతను బలపరుస్తుంది.



కావిటీస్ ను నివారించడానికి చిట్కాలు: కావిటీస్ ను నివారించడానికి చిట్కాలలో డాబర్ రెడ్ పేస్ట్ వంటి వైద్యపరంగా పరీక్షించిన టూత్ పేస్ట్ తో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం ఉంటుంది, ఇది ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక దంత శాస్త్రంతో మిళితం చేస్తుంది. సరైన బ్రషింగ్ టెక్నిక్ చాలా అవసరం, అన్ని దంతాల ఉపరితలాలు శుభ్రం చేయబడ్డాయని నిర్ధారించుకోండి. బ్యాక్టీరియా పెరుగుదలను పరిమితం చేయడానికి చక్కెర తీసుకోవడం తగ్గించడం చాలా ముఖ్యం. ముందస్తుగా గుర్తించడానికి చికిత్స చేయడానికి క్రమం తప్పకుండా దంత పరీక్షలు చాలా ముఖ్యమైనవి. ఈ తనిఖీలలో ఫలకం టార్టార్ ను తొలగించే ప్రొఫెషనల్ క్లీనింగ్లు కూడా ఉన్నాయి, ఇవి దంతాలను మరింత రక్షిస్తాయి. టూత్ బ్రష్ చేరుకోలేని దంతాల మధ్య ఫలకాన్ని తొలగించడానికి ప్రతిరోజూ ఫ్లోసింగ్ చేయడం మరొక ముఖ్యమైన అభ్యాసం. యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో మౌత్వాష్ ఉపయోగించడం కూడా బ్యాక్టీరియా పెరుగుదల ను తగ్గించడంలో సహాయపడుతుంది. తగినంత లాలాజల ప్రవాహాన్ని నిర్వహించడం కూడా చాలా ముఖ్యం, ఎందుకంటే లాలాజలం ఆమ్లాలను బఫర్ చేయడానికి ఎనామెల్ ను తిరిగి ఖనిజీకరించడానికి సహాయపడుతుంది. చక్కెర లేని గమ్ నమలడం లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది.

## ఫ్రీడమ్ వేరుశనగ నూనె నుంచి ఊరగాయల సీజన్ కు ప్రత్యేక శుభారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఈ రోజు తమ ప్రముఖ ఫ్రీడమ్ వేరుశనగ నూనెకు తాజా రూపకల్పన చేసిన ప్యాక్ను ఆవిష్కరించింది. ఈ కొత్త ప్యాక్ వినియోగదారులకు ఆధునిక రూపంతో పాటు పోషక సమాచారం స్పష్టంగా కనిపించేలా రూపొందించబడింది. ఇందులో నూనె యొక్క శుద్ధత, నాణ్యత, ఆరోగ్య ప్రయోజనాలు ఉల్లేఖించబడ్డాయి అదే సమయంలో, సంస్థ ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్స్ వెబ్సైట్ ( డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .ఫ్రీడమ్హెల్తీఆయిల్స్.కాం) ద్వారా సంప్రదాయ ఊరగాయలు మరియు చట్నీల ప్రత్యేక వంటకాల కలెక్షన్ను అందుబాటులోకి తెచ్చింది. భారతీయ పాకశాస్త్ర సంప్రదాయాన్ని ఆధారంగా చేసుకుని, ఈ వంటకాలు ఇంటి రుచులను, పాత జ్ఞాపకాలను మళ్ళీ రేకెత్తించడంలో సహాయపడతాయి. ఈ సందర్భంగా ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్స్ సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఈ వేసవిలో వినియోగదారులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వాలనే ఉద్దేశంతో, మేము నూతన ప్యాక్తో పాటు సాంప్రదాయ వంటకాల డిజిటల్ సేకరణను ప్రారంభించాము. వంటకాలు మాత్రమే కాదు, భావోద్వేగాలను కూడ మేము అందించాలనుకుంటున్నాం" అని తెలిపారు. జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ చేతన్ పింపాలు?టే మాట్లాడుతూ, "వేరుశనగ నూనెతో తయారైన వంటకాలు పండుగలకు, రోజువారీ భోజనాలకు బహుళ వినియోగానికి అనువైనవిగా ఉంటాయి. వాటిని అందించే మా డిజిటల్ ప్లాట్ఫామ్ వినియోగదారులకు ఒక ఆపాత మధురమైన అనుభూతిని ఇస్తుంది" అని అన్నారు. వేరుశనగ నూనె అనేది ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, ఇంట్లో తయారు చేసే ఊరగాయలకు సరైన రుచి, నిల్వ సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఇది వంటల్లో గింజల తీపి రుచి కలిగి ఉండి, పుల్ల తత్వం మరియు మసాలాలను సమతుల్యం చేస్తుంది.

## బలహీన వర్గాల ఉన్నతికి వీలు కలిగేలాగా ఎంతో విపులంగా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జాతి గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్లమ్మ బండ, మహంకాళి నగర్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆల్విన్ కాలనీ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ చౌరస్తాలో ఎల్లమ్మబండ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ బలహీన, పేద, నిరుపేద వర్గాల ఉన్నతికి వీలు కలిగేలాగా ఎంతో విపులంగా రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. మహిళల హక్కులు, సాధికారిత, విద్యపై ఆయనకు ఉన్న అవగాహన ఎంతో కీలకమన్నారు.

ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, రాములు గౌడ్, రాజు, జగదీష్, నాగభూషణం, పాండు గౌడ్, సమ్మాద్, ఖాజా, నాగేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, వెంకటేష్, మున్నీర్, రామ స్వామి, రవి, సాయి గౌడ్, ధనలక్ష్మి, లక్ష్మి, గణిత, ఇతరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలకు నిజమైన వారధి బిజెపి ప్రభుత్వం : బిజెపి సీనియర్ నాయకుడు మల్లేష్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లో బిజెపి సీనియర్ నాయకుడు మల్లేష్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు నిజమైన వారధిగా బిజెపి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. 140 కోట్ల జనాభా గల దేశానికి బీసీ నేత నరేంద్ర మోడీని ప్రధానిని చేసిన ఘనత బిజెపి దే అన్నారు. పార్టీలో పదవులకు సామాజిక న్యాయం పాటిస్తూ, రాజ్యాధికారంలో బడుగులను భాగస్వాములను చేస్తుందని తెలిపారు. పేద ముస్లింల పొట్ట కొడుతున్న వక్ఫ్ బిల్లును, మహిళల కోసం ట్రిబుల్ తలాక్ ను రద్దుచేసి అండగా నిలిచిందన్నారు. 370 ఆర్టికల్ రద్దు తో కాశ్మీర్ ను దేశంలో అంతర్భాగం చేసి అఖండ భారతావనిని నిర్మించిందని కొనియాడారు. బడుగులను రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను సైతం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. కరోనా ఉచిత వ్యాక్సిన్ ను దేశ ప్రజలకు అందించి విజయవంతంగా మహమ్మారిని ఎదుర్కొన్న ఘనమైన చరిత్ర బిజెపి కు దక్కుతుందన్నారు. బిసి ,ఎస్సి ,ఎస్టి వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచిందని చెప్పారు. అటల్ బీమా యోజన, ఫసల్ బీమా యోజన



వంటి అబ్బురపరిచే పథకాలు బిజెపితోనే సాధ్యమన్నారు. అంబేద్కర్ ఆశయాలను వంద శాతం అమలు చేస్తూ, రాజ్యాంగబద్ధంగా సబ్బండ వర్గాలకు పాలనలో సముచిత స్థానం ప్రధాని మోడీ కల్పిస్తున్నారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన బిజెపితోనే సాధ్యమవుతుందని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

## ఇంద్ర నగర్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, స్వతంత్ర్య భారతదేశంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి, దేశంలోనే ప్రముఖ న్యాయనిపుణుడిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టపాక మధు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పుట్ట మధు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బోలే రాజ్ కుమార్, కోశాధికారి ఎత్తపు ప్రకాష్, దావీదు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్ కి గౌడ్ మాతృమూర్తి కీ. శే. యాష్కి అనసూయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్ పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :

## అంబేద్కర్ సేవలు మరువలేనివి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బడుగు, బలహీన వర్గాలు ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి, సేవలు మరువలేమని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సందర్భంగా కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ పరిధి లోని ఉప్పరిగూడ, మౌలాలి కస్తూర్బా నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారా యణ, ఉమేష్ సింగ్, సంపత్ రావు, కిషోర్, బుచ్చిబాబు, సలీం, మౌసిన్ పాల్గొన్నారు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ని సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని అంబేద్కర్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హజరైన కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్య క్షుడు వెంకటేష్ యాదవ్ తో కలిసి,కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీకె శ్రీనివాస్, సానాది శంకర్, సిరిగిరి రాజు, రొట్టెల ధరణ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

## యువ ఫిల్మ్ మేకర్స్ కోసం 'కీప్ఇట్షార్ట్' ఓటీటీ ప్లాట్ఫామ్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్: యువ ఫిల్మ్ మేకర్స్ ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా సినీ స్టోర్ టెక్నాలజీస్ ఆధ్వ ర్యంలో కీప్ఇట్షార్ట్ ఓటీటీ ప్లాట్ఫామ్ ప్రారం భమైంది. ఈ సందర్భంగా సినీస్టోర్ టెక్నాలజీస్ సీఈఓ నాగేందర్ పోలమరాజు మాట్లాడుతూ ఇది దేశంలోనే మొదటి ఫిల్మ్, యానిమేషన్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఓటీటీ ప్లాట్ఫామ్ అన్నారు. యువ ఫిల్మ్ మేకర్స్ కు ప్రారంభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్లాట్ఫామ్ ప్రతిభను వెలికి తీసేందుకు, గుర్తింపు పొందేందుకు ఇతరులతో కలిసే అవకాశం పొందేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1,500 పైగా ఫిల్మ్ ఇనిస్టిట్యూషన్స్, 1,200 యానిమేషన్ ఇన్స్టిట్యూట్లకు చెందిన ఐదు లక్షలపైగా ప్రస్తుత, పూర్వ విద్యార్థులు కలరన్నారు. ఈ ప్లాట్ఫామ్ ప్రారంభంలో వెయ్యి నుంచి పన్నెండు వందల షోరీల్స్ లేదా టీమ్ ఎంట్రీలు (ఒక్కో టీమ్లో కనీసం ఐదుగురు సభ్యులు) అందుకుంటుందని అంచనా ఉందన్నారు. దీని ద్వారా ఆరు వేలకు పైగా యువ ఫిల్మ్ మేకర్స్ పాల్గొననున్నారని అర్థం అవుతుందన్నారు. ఈ కీప్ఇట్షార్ట్ వేదిక వినూత్న డిజిటల్ టూల్స్ అందుబాటులోకి తెచ్చి డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సినిమా తయారీ వ్యవస్థను ప్రజలందరికీ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్లాట్ఫామ్ దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, కథా రచన, స్క్రీన్ రైటింగ్ రంగాల్లో సృజనాత్మకతకు ఒక వేదికను అందిస్తుంది తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఫిల్మ్, యానిమేషన్ ఇన్స్టిట్యూట్లు, మీడియా గవర్నింగ్ బాడీలు ఈ ప్లాట్ఫామ్తో కలిసి పని చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయన్నారు. చాలా ప్రొడక్షన్ హౌసులు ఈ ప్లాట్ఫామ్పై ఆసక్తి చూపుతుండటం విశేషం అన్నారు. కొత్త కథలు, వినూత్న ఆలోచనలు వినిపించే విద్యార్థుల కోసం ఇప్పటికే స్కౌటింగ్ చేస్తున్నారన్నారు. వినోద రంగంలో కొత్త శైలితో కూడిన ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గము సీతాఫలమండిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్లనే దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తున్నాయని, ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు శేఖర్, తెదేపా సీనియర్ నాయకురాలు శశిరేఖ, సీనియర్ తెదేపా నాయకులు పరిటాల విజయ్ కుమార్, శంకర్ ముదిరాజ్, చిరంజీవి రాజు, వెంకటస్వామి, మురళి క్రిష్ణ, చందర్ ముదిరాజ్, చంద్రమోహన్, టెంట్ హౌస్ శంకర్, సాయి, నటరాజ్, రమేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా వికలాంగులకు వీల్ చైర్స్ పంపినీ కార్యక్రమం - దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో పంపిణీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి నగరంలో ఘనంగా జరిగింది. ఈ జయంతి సందర్భంగా దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ, వారి బృందంతో కలిసి పంపిణీ చేశారు. వింధ్య బులియన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కూడా నగరంలోని వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని సందర్భంగా ముప్పిడి నవీన్ కుమార అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల రామాంజనేయులు, రవి, అభిషేక్, దామ్, శేషు, వెంకట్, సుశీల్రాజ్, శిల్ప, శ్యామల రమణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలో దళిత నేతలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : పాలడుగు మేరిమాదిగ (ఎమ్మార్పీయస్ రాష్ట్రనాయకులు), దళితనేతలు-ఏకు తిరుపతి, చింత సాంబమూర్తి, , మహేందర్, కే.ప్రజ్యోత్కుమార్, బి.నర్సింగ్రావు, కే.రమేశ్, జే.ప్రేమ్కుమార్లు ట్యాంక్బండ్ దగ్గర జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## సాహితీసవ్యసాచి కవి 'బాలగంగాధరయ్య' ఇకలేరు!

ఆర్కే ఫౌండేషన్ ఉగాది పురస్కారంలో వివరిసారిగా పాల్గొన్న బాలగంగాధరయ్య!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సాహితీసవ్యసాచి రచయిత,కవి ,గుర్రం జాషువా కళాపీఠం చే గౌరవ డాక్టరేట్ పొందిన సాహితీవేత్త యం.బాలగంగాధరయ్య (74)ఈనెల 13న గుండెపోటుతో హఠాత్తుగా చనిపోయారు.నగరంలోని సాహితీప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. ఇటీవలే (ఏప్రిల్5న)త్యాగ రాయ గానసభలో ఆర్కే సాంస్కృతిక ఫౌండేషన్ ద్వారా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.రిటైర్మెంట్ అయ్యాక సుమారు 50పుస్తకాలను రచించి ప్రచురించారు.కవిత్వం, కథలు, శతకం,నవలలు, జీవితచరిత్రలు, బాలసాహిత్యం ..ఇలా పలు ప్రక్రియల్లో రచనలు చేసారు.1951జూన్ 10న జన్మించారు. కర్మన్ఘాట్ గ్లోబల్ హాస్పటల్లోఉన్న బాలగంగాధయ్య పార్థివ దేహానికి బుధవారం అంత్యక్రియలు (ఆంధ్రాలో సొంతవూరిలో) చేయనున్నట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జీవీఆర్ ఆరాధన సంస్థ అధినేత జీవీఆర్,కామన్డయాస్ నిర్వాహకులు టీకే చారి కవి డా.వూసల రజనీగంగాధర్,లంకా వెంకట సుబ్రహ్మణ్యం-తదితర సాహితీమిత్రులు బాలగంగాధరయ్య మృతికి తమ ప్రగాఢసంతాపం తెలిపారు,నివాళులు అర్పించారు. సౌగంధికా సుగంధాలు, వలసబతుకులు, పల్లెపడుచు కథల సంపుటాలను వెలువరించారు. వింతజీవి నవల, వానచినుకు కవితాసంపుటి ,మనోరంజకాలు వ్యంజకాలు ప్రక్రియలో కవిత్వం, త్రిశతి భక్తి శతకాలు రచించారు .కలమునే కత్తిగా కవిత్వం, మనిషి మతం (కథలు)-తదితర పుస్తకాలను రచించారు బాలగంగాధరయ్య. రచన తన నిరంతర ప్రక్రియగా చేసుకుని రచనలు చేసిన సృజనశీలి బాలగంగాధరయ్య అని సాహితీవేత్తలు ఆయనకు ఘననివాళులు అర్పించారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా నివాళ్లు అర్పించిన అమరావతి విద్యాసంస్థలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నివాళులర్పించిన అమరావతి విద్యాసంస్థలు.

## అంబేద్కర్ కు సఫాయి కార్మికుల ఘన నివాళి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సఫాయి కార్మికులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్ ఎఫ్ ఏ సోమయ్య ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్లోని సర్వే భవన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరము నడవాలని వారు కోరారు.

## వంశీ,వంగూరి, కళాసారథి-అంతర్జాతీయ ఉగాది సాహిత్య సమ్మేళనం!

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః చిక్కడపల్లి త్యాగరాయగానసభలో అంతర్జాతీయ ఉగాది సాహిత్యసమ్మేళనం రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు.వంగూరి ఫౌండేషన్(అమెరికా), శ్రీసాంస్కృతిక కళాసారథి(సింగపూర్),వంశీ ఇంటర్నేషనల్( భారతదేశం)సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.డా.సి.భవానిదేవి, వల్లీశ్వర్, మహెజబీన్, కేఎల్ కామేశ్వరరావు, డా.కేతవరపు రాజశ్రీ, డా.చాగంటి కృష్ణకుమారి, ప్రొ.వి.త్రివేణి తదితరులచే కవిసమ్మేళనం జరిగింది.20నూతన గ్రంథాల ఆవిష్కరణలు జరిగాయి.శలకా రఘునాథశర్మకు జీవన సాఫల్యపురస్కారం ప్రదానం చేసారు. డా.బులుసు అపర్ణ అష్టావధానం నిర్వహించారు.ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సినీ గేత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర శర్మ, డా.వంశీ రామరాజు, వీసీ డా.వెలుదండ నిత్యానందరావు,,డా.బొల్లినేని కృష్ణయ్య, వామరాజు సత్యమూర్తి సింగపూర్, సుధాకర్ కుదవల్లి కువైట్,, డా.జనని కృష్ణ -అతిథులుగా పాల్గొన్నారు. డా.వంశీరామరాజు, డా.తెన్నేటిసుధాదేవి, శైలజసుంకరవల్లి, రాధిక మంగిపూడి తదితరులు ఈ వేడుకను సమన్వయం చేసారు.

# అట్టహాసంగా ప్రారంభమైన "మాస్"

▶▶ బీసీల జాగృతం కోసం మన ఆలోచన సాధన సమితి ▶▶ "మాస్" వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు ▶▶ పెద్ద ఎత్తున మేధావులు హాజరు ▶▶ కవులు, కళాకారులు, ఆలోచనపరులు, మేధావులు, రిటైర్డ్ ఉద్యోగులు సైతం ▶▶ ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫారిన్ కరస్పాండెంట్ క్లబ్ అప్ సౌత్ ఏషియా ఎస్ వెంకట్ నారాయణ ▶▶ బీసీ కమిషన్ మాజీ సభ్యులు బిఎస్ రాములు, జూలూరి గౌరీ శంకర్ ▶▶ ఆర్టీసీ జేఏసీ మాజీ చైర్మన్ దొంత ఆనందం, జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్సర్ తులసి రాందాస్ ▶▶ ప్రొఫెసర్ తడక యాదగిరి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు అనుముల జగన్ లు హాజరయ్యారు







హైదరాబాద్ మేజర్ న్యూస్ : బీసీలను జాగృతం చేస్తూ బీసీ రాజ్యాధికారిని సాధించేందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆవిర్భావ సభ రాష్ట్ర రాజధాని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ సంస్థ ఉద్దేశాలను వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు వివరించారు. కార్యక్రమంలో
ప్రముఖ రచయిత్రి దాసోజు లలిత తెలంగాణ బార్ అసోసియేషన్ మెంబర్ భూరం శంకర్ లు పాల్గొని ప్రసంగించారు.
కార్యక్రమంలో రచయిత నాంపల్లి సుజాత, హైదరాబాద్ ఫిషరీస్ చైర్మన్ కొప్పు పద్మ గంగపుత్ర రంగారెడ్డి జిల్లా సతీష్ సగర, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యనమల సత్యనారాయణ, సీనియర్ అడ్వకేట్ వెంకన్న యాదవ్, గంగపుత్ర సంఘం నాయకులు మంగళపల్లి శంకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దిగుళ్ల పార్థసారథి డీటెయిల్స్ ఆమంచి అంజయ్య రజక, రిటైర్డ్ జిహెచ్ఎంసి అధికారి చుక్కల సత్యనారాయణ గంగపుత్ర తెలంగాణ మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షులు ఉప్పల బాలరాజు, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, అశోక అకాడమీ డైరెక్టర్ పాలకూరి అశోక్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారి యాదగిరిరావు, తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, తెలంగాణ గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు అంబటి సుధాకర్, యువ చైతన్య సమితి అధ్యక్షులు గౌరిగి నరసింహ కురుమ, జనాధికార సమితి కార్యదర్శి పాయకరావు, కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్ నేత సీనియర్ అడ్వకేట్ శ్రీరామోజు శ్రీకాంతాచారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్, సద్దుల మధుసూదన్ రావు, రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, మన ఆలోచన సాధన సమితి నాయకులు అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి వేడుకల్లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌ని సత్కరించిన అటెండర్స్ కాలనీవాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లాలోని అటెండర్స్ కాలనీలోగల శ్రీహనుమాన్ దేవాలయంలో కాలనీవాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేకంగా కొండూరు గంగాధర్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీకి మీరే కర్త,కర్మ,ఆపద్భంధువులని,మీరు చేసిన కృషి ఫలితమే తమ కాలనీవాసులందరికి ఇండ్ల స్థలాలు,ఇళ్ళ పట్టాలు లభించాయని,మీ రుణం తాము ఏప్పటికి మర్చిపోలేమంటూ కాలనీవాసులు ప్రత్యేకంగా కొండూరు గంగాధర్‌పట్ల పొగడ్తల వర్షం కురిపించారు. అందుకు కొండూరు గంగాధర్ మాట్లాడుతూ మీ ఆశీర్వాదాలే తనను ఇంతటి స్థాయికి తీసుకెళ్ళిందని, మీరందరు కల్సికట్టుగా సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## గోడేఖబర్‌లోని శ్రీ సంకట్ విమోచన్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ఃమంగళ్‌హాట్ గోడే ఖబర్‌లోని చారిత్రాత్మక మైన శ్రీ సంకట విమోచన్ హను మాన్ దేవాలయంలో హను మాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు వ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని ఆలయ కమిటీవారు అందంగా విభిన్న పూలతో ముస్తాబు చేశారు. శనివారం ఉదయంనుంచే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాజేందర్ జైస్వాల్ ఆలయానికి విచ్చేసి, స్వామివారి సేవలో తనవంతు సేవలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడి ఆలయం ప్రత్యేకత ఏమిటంటే, ఏవరైతే కష్టాలతో వచ్చి,స్వామివారికి మొరపెట్టుకుంటారో, వారి కష్టాలను తీర్చే స్వామివారుగా భక్తులకు ఎంతో విశ్వాసం ఉన్నందునే,ప్రతి రోజు ఇక్కడి స్వామివారిని భక్తులు ఎంతో భక్తిభావంతో స్వామివారిని కొలుస్తారని,వారి కష్టాలు తీరిన తర్వాత భక్తులు ఆలయానికివచ్చి,స్వామివారికి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారని ఆయన చెప్పారు. ఈ జయంతి వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీవారు ప్రత్యేకంగా తీర్థ,ప్రసాదాలను వితరణ చేశారు.

## ఫిజియోథెరపీ మెడికల్ రంగంలో ప్రధానపాత్ర పోషిస్తుంది



రవీంద్ర భారతి మేజర్ న్యూస్ః ఫిజియోథెరపీ అనేది మెడికల్ రంగంలో చాలా ప్రధానపాత్ర పోషిస్తుందని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పీవీ నంద కుమార్ రెడ్డి అన్నారు. గ్రేడింగ్ సిస్టం పెట్టి సంస్థల మధ్య పోటీని పెంచుదామని, అలాగే ఈ సంస్థను నడిపిస్తున్న టెక్నాలజీ తో మనం కూడా ముందుకు పరిగెత్తాలన్నారు. దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ (డీడీఎంఎస్) సిల్వర్ జూబ్లీ వేడుకలు, 3వ జాతీయ సదస్సు మంగళవారం రవీంద్ర భారతిలో ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ నంద కుమార్ రెడ్డి, హై పవర్ కమిటీ చైర్మన్ జస్టిస్ గోపాల్ రెడ్డి, డీడీఎంఎస్ ప్రెసిడెంట్ ఉషా కందా, ఎస్బీఐ జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర భారర్, సంస్థ చైర్మన్, మాజీ చీఫ్ సెక్రటరీ ఐవీ కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్, కే.లక్ష్మి సుందరి, ప్రిన్సిపాల్ ప్రొ. ఛాయానందిని తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏఐ ప్రపంచంలో మనం మన సత్తాని చాటుకోవాలని అని ఆయన అన్నారు. రెండు రోజులు జరగనున్న ఈ సదస్సు లో మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఎస్బీఐ జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర భారర్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ అంటే నొప్పికి మనశ్శాంతికి అనుసంధానం అని అంటారు కానీ, తాను నొప్పికి మన మనశ్శాంతికి అనుసంధానమని మా అమ్మకి జరిగిన సేవలను బట్టి తాను దీన్ని గ్రహించానని పేర్కొన్నారు.
మీతో ఎస్బీఐ సంస్థ అనుసంధానం అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా సంస్థ కూడా మీకు తగిన సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## చలివేంద్రం ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సహారా రోడ్డు వివేకానంద మార్గ్ వద్ద సహార స్టేట్స్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ ప్రాంతంలో ప్రజల దాహార్తి తీర్చడానికి బాధ్యతగా స్వచ్ఛందంగా ఇలాంటి సామాజిక సేవలు అసోసియేషన్ సభ్యులు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, రాఘవేంద్ర, విశ్వనాథ్, కృష్ణారెడ్డి, ప్రకాశ్, వెంకటాద్రి, ప్రసాద్ రావు, సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శేఖర్ అయ్యగారు, అనంతరెడ్డి, గురునాథం, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల హరినాథ్ జన్మదిన వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువాతో సన్మానించిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, కోమటి బాలరాజ్, మక్కల సత్యనారాయణ, బుర్రి యాదగిరి, బాబా బాయ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.